క్లుప్తంగా

నీరు నిల్వ ఉంచొద్దు..

తల్లాడ: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాల్లో మురుగు నీరు, వర్షపు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని హెల్త్ సూపర్‌వైజర్ కొత్తా పెద్ద పుల్లయ్య, టీబీ సూపర్‌వైజర్ వై.సురేష్‌లు తెలిపారు. గురువారం మండలంలోని రెడ్డిగూడెం క్రీస్తుజ్యోతి జూనియర్ కళాశాలలో గురువారం టీబీ, డెంగీ వ్యాధులపై అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో క్రీస్తుజ్యోతి ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎఎన్ఎం పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

వైరారూరల్: మండలంలోని కొండకొడిమ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అదే విధంగా జింకలగూడెం అంగన్‌డీలో చిన్నారులకు అన్నప్రాసన వేడుకలను నిర్వహించారు. అనంతరం పోషకాహార వారోత్సవాలపై ర్యాలీ చేశారు. ఐసీడీఎస్ ఏపీడీపీఓ ధనమ్మ, సూపర్ వైజర్లు షేక్.బీ జాన్‌బీ, మాలతి, సర్పంచులు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు


మెడికల్ సీటు సాధించిన విద్యార్థినులను అభినందిస్తున్న యాజమాన్యం

సత్తుపల్లి: పట్టణంలోని వీవీ విద్యాలయం పూర్వ విద్యార్థులు వేముల వేదశ్రీ, కట్టా సుహాస్‌లు ఎంబీబీఎస్‌లో సీటు సాధించారు. వీరిని గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరస్పాండెంట్ ఒగ్గు భగవాన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ వంశీ మెమెంటోలతో సత్కరించి అభినందించారు.

ఆర్థిక సాయం


చెక్కు అందిస్తున్న యువసేనా సమితి సభ్యులు

కల్లూరు: ఆరేళ్ల బాలుడికి బ్రెయిన్ ఆపరేషన్‌కు సత్తుపల్లి యువసేవా సమితి ఆధ్వర్యంలో గురువారం రూ.50,435 ఆర్థిక సాయం అందించారు. కల్లూరు పట్టణానికి చెందిన ఎం.రాంబాబు కుమారుడు ఉదయ్‌శంకర్‌కు బ్రెయిన్ ఆపరేషన్ అవసరమై హైదరాబాద్ పంజాగుట్టలో హిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. రాంబాబు దాతల సాయం కోరగా స్పందించిన యువసేనా సమితి దాతలు ఈ సాయాన్ని అందించారు. కార్యక్రమంలో యువసేనా సమితి కోశాధికారి రామకృష్ణ, సభ్యుడు నిఖిల్‌లు పాల్గొన్నారు.

సమాజ హితమే.. అభిమతం

సత్తుపల్లి: సమాజ హితమే.. తమ అభిమతం అని.. లారీ, టిప్పర్ యజమానుల సంఘం అధ్యక్షుడు కొండపల్లి రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక లక్ష్మీప్రసన్న ఫంక్షన్‌హాల్‌లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన లారీ అండ్ టిప్పర్ యజమానుల సంఘం మాజీ అధ్యక్షుడు జేష్ట లక్ష్మణ్‌రావు సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ది లారీ అండ్ టిప్పర్ యజమానుల అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాబురావు, సంఘ పెద్దలు, నాయకులు రావి నాగేశ్వరరావు, నరుకుళ్ల రాములు, పీఎల్.ప్రసాద్, విశ్వనాథం, గూడూరు సర్వేశ్వరరావు, మస్తాన్, మౌలాలి, సత్తుపల్లి స్వచ్ఛంద సంస్థల సమన్వయకర్త చిత్తలూరి ప్రసాద్, లారీ యజమానులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడి మృతికి సంతాపం

కల్లూరురూరల్: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, ఏపీ మాజీ సీఎం జలగం వెంగళరావు అనుచరుడైన లింగాల గ్రామానికి చెందిన మునిగంటి శంకర్‌రావు గురువారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతి పట్ల మాజీమంత్రి జలగం ప్రసాదరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జలగం వెంకటరావులు ఫోన్లో కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. అదే విధంగా మండల కాంగ్రెస్ నాయకులు లోకేష్, శ్రీనివాసరావు, గోపాలరావు, బాబు తదితరులు సంతాపం తెలిపారు.

కరణ్‌సింగ్‌కు మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ నివాళి

కారేపల్లి: మండలంలోని వెంకిట్యాతండా గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడే, మాజీ ఎంపీటీసీ హిరాణి భర్త గుగులోత్ కరణ్‌సింగ్(56) అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో ఆయన మృతదేహాన్ని మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ గురువారం సందర్శించి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో జెడ్పీటీసీ జగన్‌నాయక్, ఎంపీపీ శకుంతల, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు ఉమాశంకర్, సత్యనారాయణ, సంతగుడి చైర్మన్ ఐలయ్య, కోఆప్షన్ మెంబర్ హనీఫ్, వీరన్న, సొసైటీ డైరెక్టర్ ఉపేందర్, సర్పంచ్ నాగేశ్వరరావు, ఉపసర్పంచ్ ప్రభాకర్, సురేష్ ఉన్నారు.

రైతుకు బంధువే


తల్లాడలో సాగు చేసిన వరి పైరు

- రైతుబంధు సాయంతో పెట్టుబడికి తీరుతున్న ఇక్కట్లు
- ఖాతాల్లో రూ.18.39కోట్లు నగదు జమ
- మండలంలో 17,085 మందికి లబ్ధి
- హర్షం వక్తం చేస్తున్న అన్నదాతలు

తల్లాడ: తెలంగాణా ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పంటలకు పెట్టుబడి సాయం కింద నేరుగా రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తోంది. గతంలో పంటలు సరిగా పండక, పండిన పంటలకు గిట్టుబాటు ధర రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకు పోయేవారు. నేడు ఆ పరిస్థితి నుంచి రైతులు గట్టెక్కారు. వ్యవసాయం ప్రారంభంలో ఖరీఫ్‌లో రైతులకు పెట్టుబడి కింద వారి ఖాతాల్లో నగదు జమ అయ్యింది. ఈ ఏడాది ఖరీఫ్‌లో జులై 18 నుంచి ఆగస్టు మొదటి వారం వరకు పెట్టుబడి సాయం కింద నగదు జమ చేశారు. సకాలంలో రైతుల ఎకౌంట్లలో నగదు జమ కావడం వల్ల ఆ నగదుతో రైతులు, విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసుకున్నారు.

ఖరీఫ్‌లో రూ.18.39 కోట్లు..

తల్లాడ మండలంలో ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌కు రైతుబంధు పథకం ద్వారా 17,085 మంది రైతులకు గాను రూ.18.39 కోట్లు వారి ఎకౌంట్లలో జమ అయ్యాయి. 27 గ్రామ పంచాయతీలకు చెందిన వివిధ రకాల పంటలు సాగు చేసి పట్టాదారు పాస్‌బుక్ ఉన్న రైతులకు ఎకరానికి రూ.5 వేల చొప్పున ఈ నగదు జమ చేశారు. తిరిగి రబీలో కూడా అంతే స్థాయిలో నగదు జమ అవుతుంది.

తగ్గిన వడ్డీల భారం..

రైతుబంధు సాయంతో రైతులకు కొంత ఆర్థిక వేసులుబాటు లభించింది. దీంతో వారికి కావాల్సిన విత్తనాలు, ఎరువులు, దుక్కులు దున్నించుకున్నారు. రైతుబంధుతో వడ్డీల భారం తగ్గింది. గతంలో రూ.2 రూపాయల నుంచి 10 రూపాయల వడ్డీకి తెచ్చి పంటలు సాగు చేసేవారు. బ్యాంకుల నుంచి కూడా బంగారం వస్తువులను తాకట్టు పెట్టి పంటరుణం తీసుకొనేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి నుంచి గట్టెక్కినట్లైంది.

36,572 ఎకరాల్లో పంటలసాగు..

మండలంలో 19 రెవెన్యూ గ్రామాల్లో ఈ ఖరీఫ్ సీజన్లో 20,523 మంది రైతులు 36,572 ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేశారు. ప్రధానంగా వరి 21,322 ఎకరాల్లో, మిర్చి 5,926 ఎకరాల్లో, పత్తి 3,832 ఎకరాల్లో, పెసర 151 ఎకరాలు, ఆయిల్ పామ్ 171 ఎకరాలు, కంది 22 ఎకరాలు, మామిడి 1,897 ఎకరాల్లో సాగు చేశారు. అన్నారుగూడెం, గోపాలపేట, బిల్లుపాడు, తెలగవరం, బస్వాపురం, కలకొడిమ, కుర్నవల్లి, లక్ష్మీపురం, బాలపేట, మల్లారం, మిట్టపల్లి, రేజర్ల, నూతనకల్, వెంగన్నపేట, ముద్దునూరు. పినపాక, రామానుజవరం, కొడవటిమెట్ట, తల్లాడ రెవెన్యూ గ్రామాల్లో పంటలను సాగు చేశారు. ఈ పంట సాగుకు రైతు బంధు ఉపకరించింది. ఇటీవల వర్షాలు పడుతుండటంతో మెట్టపంటల పరిస్థితి బాగానే ఉంది. వరి పంట కూడా ప్రస్తుతానికి బాగానే ఉన్నప్పటికీ ఎన్నెస్పీ కాల్వల నీరు విడుదల కాకపోతే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది.

నేరుగా ఖాతాల్లో జమ ..



ప్రభుత్వం అందించే రైతుబంధు సాయం నేరుగా రైతుల ఖాతాల్లో జమ అవుతుంది. వానాకాలం మరియు యాసంగి సీజన్ల ఆరంభంలోనే ఈ నగదు రైతులకు అందడం వల్ల సకాలంలో విత్తనాలు, ఎరువులు కొనడానికి ఉపయోగపడుతున్నాయి.

– ఎం.నాగేశ్వరరావు, ఏఈఓ, కుర్నవల్లి క్లస్టర్

రూ.40 వేలు జమ అయ్యాయి..



నాకు నాలుగు ఎకరాలకు గానూ.. రైతుబంధు సాయం కింద ఖరీఫ్, రబీ సీజన్లు కలిపి రూ.40 వేలు జమ అయ్యాయి. దీంతో సమయానికి విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనడానికి ఆసరాగా ఉంటున్నాయి.

– చాగర్లముడి కృష్ణారావు, రైతు, బస్వాపురం

ఎంతో ఉపయోగం..



ప్రభుత్వం రైతుబంధు పథకం పెట్టడం మాలాంటి వాళ్లకు ఎంతో ఉపయోగపడుతుంది. నా దగ్గర ఉన్న తొమ్మిది ఎకరాలకు గానూ.. పథకం ద్వారా రూ.90 వేలు ఎకౌంట్‌లో జమ అయ్యాయి. ఈ నగదును పెట్టుబడికి ఉపయోగిస్తున్నాను.

– శీలం రామకృష్ణారెడ్డి, రైతు, కుర్నవల్లి

తెలంగాణ పథకాలు దేశానికే ఆదర్శం


బస్వాపురం-పెద్ద కోరుకొండిలో బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

తల్లాడ: తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని బస్వాపురం, కుర్నవల్లి గ్రామాల్లో రూ.8 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పథకాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ ప్రజలను మభ్య పెడుతుందన్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత 60 ఏళ్లలో కాంగ్రెస్ చేయని అభివృద్ధిని కేసీఆర్ చేసి చూపించారని తెలిపారు. అనంతరం బస్వాపురం, కుర్నవల్లిలో పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, తల్లాడ, కుర్నవల్లి సొసైటీల అధ్యక్షులు ఆర్.వీరమోహన్‌రెడ్డి, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు వెంకట్‌లాల్, తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీఓ శ్రీదేవి, ఎస్సై సురేష్, ఏఈ అశోక్, నాయకులు దిరిశాల దాసురావు, కోటారెడ్డి, సర్పంచులు లక్ష్మీ, లక్ష్మీనారాయణ, కోటిరెడ్డి, వెంకటయ్య, వెంకటేశ్వర్లు, జీవీఆర్, వీరకృష్ణ పాల్గొన్నారు.

అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కల్లూరురూరల్: వ్యవసాయరంగంలో రైతులు అధునాతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. గురువారం వెంకటరమణ ట్రాక్టర్ షోరూంను ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అజయ్‌కుమార్, కల్లూరు సొసైటీ చైర్మన్ లక్ష్మణ్‌రావు, మండల రైతు కన్వీనర్ డాక్టర్ రఘు, ఎంపీటీసీ కిరణ్‌కుమార్, మహేంద్ర, ఎండీ వికాస్ సర్వీసు జీఎం అన్వర్, జీఎం హుస్సైన్ చౌదరి, శ్రీను, రంగా, బీఎం వెంకట్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు ఐకమత్యాన్ని పెంపొందిస్తాయి

ముదిగొండ/మధిరరూరల్: క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, డీఈఓ సోమశేఖర శర్మ అన్నారు. ముదిగొండ మండలంలోని మేడేపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో, మధిర రూరల్ మండలంలోని ఆత్కూరు సమీపంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో గురువారం మండల స్థాయి క్రీడల పోటీలను వారు ప్రారంభించారు. అనంతరం క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ విద్యార్థి చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, ఎంపీపీ హరిప్రసాద్, సర్పంచ్‌లు రమేష్, సంధ్యారాణి ఉపసర్పంచ్ బయ్యం రమేష్, మీగడ శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్ అంజన్ బాబు, ఎంపీటీసీ పాండురంగారావు, ఎంఈఓ ప్రభాకర్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


ముదిగొండ: క్రీడాకారులతో జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్, తదితరులు

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

చింతకాని: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు. చింతకాని గ్రామ పంచాయతీలో గురువారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ చేశారు. స్వచ్ఛభారత్, ప్లాస్టిక్ నిషేధంపై మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం తిరుమలరావు, సీసీలు భాస్కర్, నరేందర్‌రెడ్డి, మమత, గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులు, వీఓఏలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతా హై సేవ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ అశోక్ కుమార్ మట్లాడుతూ.. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీఓ శాస్త్రి, ఏపీఎం పద్మలత, ఏపీఓ కృష్ణకుమారి, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.


చింతకాని: ర్యాలీ నిర్వహిస్తున్న మహిళా సంఘాల సభ్యులు

శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దు


సూచనలు చేస్తున్న ఎస్సై రాజేందర్

చింతకాని: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రాజేందర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని పోలీస్‌స్టేషన్ ఆవరణలో రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణేష్ మండపాల వద్ద, గణేష్ ఊరేగింపులలో డీజేలకు ఎటువంటి అనుమతి లేదని, ఎటువంటి ఘర్షణలకు తావులేకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నవరాత్రులను నిర్వహించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టాఫీస్‌లో ఖాతా ఉండాలి

కల్లూరురూరల్: తపాల శాఖ ఆధ్వర్యంలో గురువారం చిన్న కోరుకొండిలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి పోస్టల్ ఇన్స్‌పెక్టర్ కోరె ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో పోస్టల్ డిపార్టుమెంట్ బ్యాంకులతో పోటీపడుతూ అన్ని రకాల సేవలను ఆన్‌లైన్ ద్వారా అందుబాటులోకి తెచ్చిందన్నారు. ప్రతి ఒక్కరూ పోస్టల్ ఆఫీస్‌లో ఒక ఖాతా కలిగి ఉండాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్న కోరుకొండి సర్పంచ్ నామా రాధమ్మ, సబ్‌పోస్టుమాస్టర్ శ్రీరాం, కోటేశ్వరావు, కోమలి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌పై విమర్శలు తగవు

తల్లాడ: ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై అఖిల పక్షం పేరుతో కొందరు తప్పుడు ఆరోపణలు చేయడం సరైంది కాదని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. గురువారం అన్నారుగూడెంలో కాంగ్రెస్ నాయకుడు గోవింద్ నరసింహారావు మాట్లాడుతూ.. ఏపీ మాజీ సీఎం చంద్రబాబు స్కిల్ స్కాంలో జైలుకెళితే అసత్య ఆరోపణలు చేస్తున్నారని అనడం, కొందరు కాంగ్రెస్ నాయకులు చంద్రబాబుకు మద్దతు పలకడం సరైంది కాదన్నారు. చట్టం తనపని తాను చేసుకుంటూ పోతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎస్‌కె.యాకూబ్‌పాషా, నరసింహారావు, ఆగస్టీన్, రామారావు, మరియన్న, చింతల నరేష్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గణపయ్యకు పూజలు

తల్లాడ: గణేష్ నవరాత్రోత్సవాల సందర్భంగా బుధవారం గణపయ్యకు భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మండలంలోని కుర్నవల్లిలో గణేష్ మండపం వద్ద సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రత్యేక పూజలు చేశారు. తల్లాడలో మాజీ ఎంపీపీ లక్ష్మీపద్మావతి ఆధ్వర్యంలో భారీ గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. పూజ అనంతరం లడ్డూ పాట అనంతరం నిర్వహించిన వివిధ కోలాట నృత్యాలు పలువురిని ఆకర్షించాయి.

సత్తుపల్లి బస్టాండ్ ప్రాంగణంలో ..

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి బస్టాండ్ ప్రాంగణంలో 33 సంవత్సరాలుగా ఆర్టీసీ ఉద్యోగులు నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో గురువారం ఎమ్మెల్యే సండ్ర సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో డీఎం యు.రాజ్యలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎస్‌కె.రఫీ, అద్దంకి అనీల్, మేకల నర్సింహారావు, ఆనందరావు పాల్గొన్నారు.

రామానగరంలో..

మండలంలోని రామానగరం శ్రీగణేష్ విగ్రహ మందిరంలో ప్రత్యేక పూజల్లో కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సాయిలు, కమల్‌పాషా, రమణ, హుస్సేన్, జయరాజు, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రాంబాబు, సత్యనారాయణ, సత్యనారాయణ, రాంబాబు, వెంకటాచలం, వెంకట్ పాల్గొన్నారు.


సత్తుపల్లిరూరల్: వినాయకుడికి పూజలు చేస్తున్న డాక్టర్ మట్టా రాగమయి, తదితరులు

గణపతికి ముస్లిం దంపతుల..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్ మెట్టాంజనేయస్వామి ఆలయంలో గల శ్రీబొజ్జగణపయ్యను గురువారం ఎన్టీఆర్ కాలనీకి చెందిన రహ్మతుల్లా, బీబీ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నైవేద్యాన్ని సమర్పించారు.

కార్పొరేట్లకు వ్యవసాయ రంగం తాకట్టు

వైరా: వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు బీజేపీ కట్టబెడుతుందని ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి ఆవుల వెంకటేశ్వర్లు, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా వైరా డివిజన్ కార్యదర్శి కె.అర్జునరావు అన్నారు. వైరాలో గురువారం గోగుల సోములు అధ్యక్షతన నిర్వహించిన ప్రజా సంఘాల జనరల్ బాడీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి రైతులను వ్యవసాయానికి దూరం చేయాలని బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. నూతన సాగు చట్టాల రద్దుకు ఢిల్లీలో రైతులు చేసిన ఉద్యమం తరహాలో మరో ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. అనంతరం ఆయా ప్రజా సంఘాల మండల కమిటీలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు లలిత, పాశం అప్పారావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వేంసూరురోడ్‌లో నూతనంగా నిర్మిస్తున్న షాదీఖానా నిర్మాణ పనులు, మోడ్రన్ దోబీఘాట్ పనులను గురువారం మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమిషనర్ కె.సుజాత పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు.

రాజ్యాతండాలో గడప గడపకు కాంగ్రెస్

కొణిజర్ల: మండలంలోని రాజ్యతండాలో గురువారం గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. వైరా నియోజకవర్గ నాయకురాలు బానోత్ విజయాబాయి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి తెలంగాణలో కాంగ్రెస్ రాబోవురోజుల్లో చేపట్టబోయే పథకాలను వివరించారు. ప్రతి ఒక్కరూ కాంగ్రెస్‌ను ఆదరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు, ఎంపీటీసీ బానోత్ అనూష, గుండ్ల కోటేశ్వరరావు, నాయకులు పుల్లయ్య, మస్తాన్, రమణ, భోజ్యా నాయక్, శ్రీకాంత్, సురేష్, వెంకటప్పయ్య, వెంకటేశ్వర్లు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరులో నిరసన ర్యాలీ

చింతకాని: ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో నాయకులు గురువారం రాత్రి నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తులతో నిరసన ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లయ్య, గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సాయినాధుడికి ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని భీమవరం, తక్కెళ్లపాడు, ఎర్రుపాలెం గ్రామాల్లో సాయిబాబా ఆలయాల్లో గురువారం బాబా విగ్రహాలకు శాస్త్రోక్తంగా అర్చకులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. బాబాకి పంచామృతాలతో అభిషేకాలు చేశారు. పలు గ్రామాల భక్తులు సాయిబాబాని దర్శించుకుని పూజలు జరుపుకున్నారు. మండలకేంద్రంలోని బాబా ఆలయంలో పలువురు దాతలు భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

విజేతలకు బహుమతులు అందజేత


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

సత్తుపల్లిరూరల్: మండలంలోని సదాశివునిపాలెం జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఈ నెల 16, 17, 19వ తేదీల్లో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బుధవారం రాత్రి బహుమతులు అందించారు. ఈ పోటీల్లో మండలంలోని 21 పాఠశాలలకు చెందిన 1,150 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్, రన్నింగ్, లాంగ్‌జంప్, షాట్‌పుట్ పోటీల్లో గెలుపొందిన పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మట్టా అజయ్‌కుమార్, సర్పంచ్ సరస్వతి, దామోదర్‌రెడ్డి, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

మండల క్రీడా పోటీలకు ఆర్థిక సాయం..

మండల స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు ఆర్థిక సాయం అందించారు. మట్టా సూర్యకళ జ్ఞాపకార్థం మట్టా అజయ్‌కుమార్ రూ.25వేలు, సర్పంచ్ తుంబూరు సరస్వతి, దామోదర్‌రెడ్డిలు రూ.15వేలు, దూదిపాళ్ల ప్రభుకుమార్-శ్రీదేవి రూ.10వేలు, వనమా వాసు రూ.5వేలు, ఉపసర్పంచ్ వెంకటేశ్వరరావు రూ.2,500, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు రూ.2 వేలు, తుంబూరు ప్రతాప్‌రెడ్డి రూ.1,000, చళ్లగుళ్ల అప్పారావు రూ.1,000 లు ఆర్థిక సాయం అందించారు.

సమ్మె బాటలో 'మధ్యాహ్న' కార్మికులు

సత్తుపల్లిరూరల్/వేంసూరు: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన బిల్లులు రాక కార్మికులు సమ్మె బాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మెకు పిలుపు నివ్వడంతో సత్తుపల్లి మండలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రెండో రోజు సమ్మెలో భాగంగా సత్తుపల్లి పట్టణంలో ర్యాలీ నిర్వహించి తహసీల్‌లో వినతిపత్రం అందించారు. అదే విధంగా వేంసూరులో చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యుడు నిమ్మటూరి రామకృష్ణ, కాంగ్రెస్ నాయకుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యదర్శి దండు ఆదినారాయణలు మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల శ్రమను రాష్ట్ర ప్రభుత్వం దోపిడీకి గురి చేస్తుందని, సరైన గుర్తింపు లేకుండా స్వచ్ఛంద కార్మికులని పేరు పెట్టి వారిని ఏళ్ల తరబడి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు టి.రామారావు, బసవయ్య, సీపీఐ మండల కార్యదర్శి తడికమళ్ల యోబు, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కె.వెంకమ్మ, ఎం.లక్ష్మి, ఎస్‌కే.రహీమున్నీసా, జరీనా, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, నాగమణి, సీత, శ్యామల, వెంకటేశ్వరమ్మ, కనకదుర్గ, రాధమ్మ, కాంగ్రెస్ నాయకులు సోమిరెడ్డి, కవిశెట్టి వేణు, మధు, కోటమర్తి సురేష్ పాల్గొన్నారు.



సత్తుపల్లిరూరల్: పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు, నాయకులు

కార్మికుల సమ్మె నోటీస్..

మధిర: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం మధిర మండల మానవ వనరుల కేంద్రంలో ఎంఈఓ వై.ప్రభాకర్‌కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ప్రకటించినప్పటి నుంచి వేతనాలను ఏరియర్స్‌తో సహా జీఓ నంబర్ 8 ప్రకారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పడకంటి మురళి, వడ్రానపు మధు, కృష్ణకుమారి, చిన్ని, మస్తాన్, దుర్గ, రమ, నిర్మల, కనకదుర్గ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి


వైరా: రాస్తారోకో చేస్తున్న ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు

వైరా/సత్తుపల్లిరూరల్: ఎస్సీ వర్గీకరణ చేపట్టి ఇచ్చిన హామీని బీజేపీ నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్, బీఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ముగిశాయి. దీంతో గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వైరాలోని స్థానిక రింగ్ రోడ్డు సెంటర్లో రాస్తారోకో నిర్వహించి నినాదాలు చేశారు. ఎస్సై మేడా ప్రసాద్, సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. అదే విధంగా సత్తుపల్లి రింగ్ సెంటర్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్షమైన కాంగ్రెస్ పార్టీ, ప్రధాన పార్టీలు బిల్లుపై పట్టుబట్టకపోతే వారికి రాజకీయ భవిష్యత్ ఉండదని హెచ్చరించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు, నాగరాజు, కృష్ణ, నాయకులు శ్రీనివాసరావు, లక్ష్మణ్ మాదిగలు, ముత్తారావు, అర్జున్, వెంకటేశ్వరరావు, ప్రసాద్, బలరాం, సురేష్, రాఘవ పాల్గొన్నారు.

అంగన్‌వాడీల ధర్నా


సత్తుపల్లి: మోకాళ్లపై నిల్చొని నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

సత్తుపల్లి: సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు గురువారం సత్తుపల్లిలో మోకాళ్లపై నిల్చొని నిరసన వ్యక్తం చేశారు. 11 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు ఎస్.రామకృష్ణ, సర్వేశ్వరరావు, చంద్రశేఖర్, వెంకట్, కౌసిక్, రాణి, ఉదయలక్ష్మి, సుశీల, నాగేంద్ర, కళావతి, రామేశ్వరి, ఆదిలక్ష్మి, రత్నకుమారి, పుష్పకుమారి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి..

కల్లూరురూరల్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్ వాడీ టీచర్లు గురువారం కల్లూరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కార్యాలయం ఎదుట చీపుర్లతో శుభ్రం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వాణిశ్రీ, శ్రీదేవి, నాగమణి, జ్యోతి, ఆయాలు, జేఏసీ నాయకులు, సీఐటీయూ జిల్లా నాయకుడు విఠల్‌రావు, సీపీఎం నాయకుడు వెంకటేశ్వరావు పాల్గొన్నారు.